మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం | ఫిబ్రవరి 25 | 2023 | పేజీలు 09



# అవినీతి అధికారులరా.. "తస్మాత్ జాగ్రత్త"

- విధి నిర్వహణలో తప్పు చేస్తే శాఖపరమైన చర్యలు
- అనంతపురం ఆర్డీవో మధుసూదన్ హెచ్చరిక

ప్రజా, రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తోందని, పలు పనుల నిమిత్తం రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురి చేసేలా విధి నిర్వహణలో అవినీతికి పాల్పడినట్లుగా తమ పరిధిలోని మిగతా 05 »




అక్రమ వసూళ్లే లక్ష్యంగా పలువురు సిబ్బంది విధులు..

- కార్యాలయానికి ఎప్పుడు వస్తారో తెలియని దౌర్భాగ్యం
- జిల్లా అధికారులు దృష్టి పెట్టాలంటున్న మండల ప్రజలు..

# నార్పల రెవెన్యూలో... అన్నదాతల అగచాట్లు!!

అనంతపురం జిల్లాలోని నార్పల రెవెన్యూ కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే అన్ని వర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కాదు. ఇక్కడి రెవెన్యూ కార్యాలయంలో ఉదయం 11 గంటలైనా అందుబాటులోకి రెవెన్యూ సిబ్బంది ఉండకపోవడం. ఇదేమిటి అని అడిగే వారెవరినైనా సరే, రైతుల్ని అయితే మరీ దారుణం పురుగును తీసేసినట్లుగా చూస్తూ కనీసం వారు మిగతా 08 »



ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ రైతు లక్ష్మీనారాయణ రెడ్డి

# రైతు ఆత్మహత్యాయత్నం

ఇసుక తవ్వకాలపై మనస్థాపం
కలెక్టర్, ఆర్డీఓల దృష్టికి
న్యాయం జరగలేదని ఆవేదన

ముదిగుబ్బ ఫిబ్రవరి 24, మనం న్యూస్.

తన వ్యవసాయ తోటలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని మనస్థాపం చెందిన ఓ రైతు శుక్రవారం సాయంత్రం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుని కథనం మేరకు మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన పొన్నూరు లక్ష్మీనారాయణరెడ్డి చీని తోటలో ఇసుక రీచ్ కాంట్రాక్టర్లు అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారని, ఈ విషయమై ఇదివరకే జిల్లా కలెక్టర్, ధర్మవరం ఆర్డీఓ, ముదిగుబ్బ తహసీల్దార్ ల దృష్టికి తీసుకు వెళ్లినా అధికారులు ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించాడు. దీంతోపాటు స్థానిక పోలీసులు కూడా వారికి వత్తాసు పలుతున్నారని ఆరోపించాడు. దీంతో న్యాయం జరగలేదని పంటలకు 06




# ధర్మవరంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం.

బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి.
జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్.

ధర్మవరం. ఫిబ్రవరి 24 మనం న్యూస్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలోని కెపిటి వీధిలో గల పాత చక్రవర్తి థియేటర్ దగ్గర పంజాబ్ నేషనల్ బ్యాంక్ నూతన శాఖను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. బ్రాంచ్ ఏటిఎంను పట్టణ ప్రముఖులు దాసెట్టి నాగరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ హెడ్ మహమ్మద్ మాక్సూద్ అలీ, విజయవాడ సర్కిల్ హెడ్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో చాలా మార్పులు, సంస్కరణలు వస్తున్నాయన్నారు. ప్రస్తుతం కస్టమర్ సర్వీసులు ఇంటి వద్దకే ఇస్తున్నారన్నారు. మిగతా 08 »



# ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలనలో 66 ఆమోదం.

16 నామినేషన్లు తిరస్కరణ.

అనంతపురము, ఫిబ్రవరి 24, మనం న్యూస్ ప్రతినిధి :

కడప-అనంతపురము-కర్నూలు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల, ఉపాధ్యాయ, అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి శుక్రవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమం ముగిసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. కడప-అనంతపురం- కర్నూలు జిల్లాల శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్ ప్రకాష్ ఐఏఎస్(స్థానిక సంస్థల నియోజకవర్గం ), డా.పోల భాస్కర్, ఐఏఎస్ ( పట్టభద్రుల నియోజక వర్గం)లు హాజరయ్యారు. మిగతా 09 »




# పోలీస్ సిబ్బందికి ప్రత్యేక గ్రీవెన్స్.

15 వినతులు స్వీకరించిన జిల్లా ఎస్.పి.

అనంతపురం. ఫిబ్రవరి 24 మనం న్యూస్

జిల్లాలో పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి శుక్రవారం జిల్లా ఎస్ పి. పక్కీరప్ప కాగినెల్లి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. వివిధ సమస్యలపై పోలీస్ సిబ్బంది 15 వినతులు అందజేశారు.పోలీసుల సమస్యలు ముఖాముఖిగా విన్న జిల్లా ఎస్పీ చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, జిల్లా పోలీస్ కార్యాలయం పరిపాలనాధికారి శంకర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, తేజ్ పాల్, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





# విశ్వ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు

రాష్ట్ర బంజారా సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందు నాయక్

అనంతపురం ఫిబ్రవరి 24 మనం న్యూస్

ప్రజా పోరాట యోధుడు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు, ఉరవ కొండ నియోజకవర్గ ఇన్చార్జి విశ్వేశ్వర్ రెడ్డి నేటితో 62 సంవత్సరాలు పూర్తి చేసుకుని 63 సంవత్సరంలోకి అడిగిడుతున్న శుభ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు రాష్ట్ర బంజారా సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉరవకొండ నియోజకవర్గం వైఎస్ఆర్పిసి సీనియర్ నాయకుడు గోవింద నాయక్ ఒక ప్రకటనలో తెలిపాడు. పార్టీ అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంతో కృషి చేయాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరాడు.

# కళ్యాణం కమనీయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం





అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహుని కళ్యాణం పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తాదులు

కూడేరు, ఫిబ్రవరి 24 మనం న్యూస్

మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలో ఈరోజు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఇందులో భాగంగా వేద వేదమంత్రాల మధ్య గ్రామ ప్రజల సమక్షమున శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం కన్నుల పండుగ జరిగింది.

ఈ యొక్క కళ్యాణంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అంతేకాకుండా కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదాన సౌకర్యం కూడా కల్పించారు ఈ యొక్క కార్యక్రమంలో కలగళ్ల సర్పంచ్ సువర్ణమ్మ ఎంపీటీసీ ఓబులమ్మ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాడి రైతులకు 3 లక్షల బోనస్ : మేనేజర్ జి.తిమ్మారెడ్డి

## నాణ్యతకు మారుపేరు విజయ డైరీ పాలు

రాప్తాడు, ఫిబ్రవరి 24 మనం న్యూస్ :

మహిళలు యజమానులుగా అభివృద్ధి చెందాలనే ముఖ్య ఉద్దేశంతోనే విజయ పాల డైరీ ద్వారా ప్రతి సంవత్సరం పాడి రైతులకు బోనస్ ను అందిస్తున్నామని ఆత్మకూరు విజయ పాల డైరీ కేంద్రం మేనేజర్ జి.తిమ్మారెడ్డి పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం చైర్మన్ ఎస్.వి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు మండల పరిధిలోని గాండ్లపర్తి, జి.కొత్తపల్లి గ్రామ పంచాయతీల్లో విజయ పాల డైరీ ద్వారా 'ఒక లీటర్ పాలకు ఒక రూపాయి బోనస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచులు పుల్లలరేవు చంద్రకళ చిన్న కృష్ణారెడ్డి బోయ నరేష్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా మేనేజర్ మాట్లాడుతూ పాల వ్యాపారంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశలో భాగంగా 2022 జనవరి నుండి డిసెంబర్ వరకు రెండు గ్రామాల్లోనూ విజయ పాల డైరీ రైతులకు 3 లక్షల బోనస్ డబ్బును పంపిణీ చేశామని తెలియజేశారు.ఒక పాడి రైతు ఒక రోజుకు 15 లీటర్ల పాలు డైరీకి అందించినట్లయితే ఆ రైతుకు ఇన్సూరెన్స్ తోపాటు ఆవులు గేదెలు కొని తెచ్చుకోవడానికి రుణాలను మంజూరు చేస్తున్నాము అని అన్నారు.పాల తూకాల్లోనూ, బిల్లులు చెల్లింపుల్లోను



ప్రభుత్వ నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ రైతులకు న్యాయం చేస్తున్న ఏకైక డైరీ విజయ పాల డైరీ అని అన్నారు.ఉచితంగా నాణ్యమైన గడ్డి విత్తనాలు, గడ్డి కటింగ్ చేసే మిషన్లు,సబ్సిడీతో పాడి షెడ్లను రైతులకు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరీ ఏజెంట్లు జి.రాఘవేంద్ర రెడ్డి దివ్య రమణమ్మ పాపమ్మ పాడి రైతులు రామచంద్ర విజయశంకర్ యోగేంద్ర మోహన్ శివయ్య డీలర్లు వెంకటనారాయణమ్మ ప్రసాద్ రెడ్డి వెంకటేష్ జయమ్మ నాగేంద్రమ్మ రమాదేవి వెంకటరామిరెడ్డి అనంతయ్య లక్ష్మీనారాయణ అనిల్ మధు తదితరులు పాల్గొన్నారు.

# నగరూర్ రాఘవేంద్రని అఖండ మెజార్టీతో గెలిపించండి





## బెలుగుప్ప మండలంలో మండలంలో కొనకొండ్ల రాజేష్ విస్తృత ప్రచారం

ఉరవకొండ, ఫిబ్రవరి 24 మనం న్యూస్

స్థానిక బెలుగుప్ప మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం బ్యాంకులో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ స్కూళ్లలో మరియు ప్రతి పట్టాభద్రుని కలిసి కరపత్రం ఇచ్చి



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూర్ రాఘవేంద్రను అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరుతూ భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు ఉరవకొండ ఇన్చార్జ్ కొనకొండ్ల రాజేష్ గారు బెలుగుప్ప మండలంలో ప్రచారం

భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నగరూరు శ్రీ రాఘవేంద్ర గారిని గెలిపించవలసిందిగా కోరారు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మన పిల్లల భవిష్యత్తు అయితే నేమి చదువుకున్న నిరుద్యోగుల పరిస్థితి పట్ల ప్రభుత్వ విధి నిర్వహిస్తున్న ఉద్యోగుల పట్ల అనుకూలంగా గొంతు శాసనసభలో వినిపిస్తారని తప్పకుండా భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు వన్నూరు స్వామి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మనోహర్ సీనియర్ నాయకులు గోప్రా నాయక్ తత్రకలు సుధాకర్ రామ్ భీమప్ప తదితరులు ఏపీ కార్యకర్తలు పాల్గొన్నారు



# సిరుగుప్ప నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా అవకాశం కల్పించాలి.

బళ్ళారి, ఫిబ్రవరి 24, మనం ప్రతినిధి :

జిల్లా పరిధిలోని సిరుగుప్ప శాసనసభ నియోజకవర్గంనుండి, 2023 విధానసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని, ఆర్ఎస్ఎస్ కార్యకర్త, సన్న, వీరన్న, అన్నారు. శుక్రవారం పత్రిక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో, ఆయన మాట్లాడుతూ, గత 15 సంవత్సరాల నుండి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో నిష్టావంత కార్యకర్తగా పనిచేస్తున్నట్టు, రాజకీయాలపై ఉన్న తనకు ఆసక్తితో సిరుగుప్ప నియోజకవర్గం నుండి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఈ విషయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మురారి గౌడ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నవీన్ కుమార్ కటిల్ కు తెలిపాను అన్నారు. మూడుసార్లు శాసనసభ్యుడిగా ఎంపికైన ఎమ్. ఎస్. సోమలింగప్ప, ఆశించిన మేరకు నియోజకవర్గ అభివృద్ధికి శ్రమించలేదన్నారు. అంతేకాకుండా కుటుంబ రాజకీయాలకు తెరతీస్తున్నట్టు అనుమానంగా ఉండడంతో, ఎంతో ఉత్సాహంతో ముందుకు వస్తున్న తనకు బిజెపి టికెట్ కేటాయించాలని కోరారు. నియోజకవర్గ, విద్య, ఆరోగ్య, ఉపాధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఆశించిన మేరకు జరగలేదన్నారు. అందువల్ల ప్రస్తుత ఎమ్మెల్యే సోమలింగప్ప బదులుగా తనకు టికెట్టు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చేరిన బిజెపి నాయకులుఈరన్న,వీరేష్, గాది లింగప్ప, కాడ సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాదిలింగప్ప తాత రథోత్సవానికి,

## పాదయాత్ర చేపట్టిన మాజీ ఎమ్మెల్యే, టి హెచ్ సురేష్ బాబు.



బళ్ళారి, ఫిబ్రవరి 24, మనం ప్రతినిధి :

రాష్ట్ర సరిహద్దులోని గూల్యం శ్రీ గాదిలింగప్ప, శ్రీ సిద్దేశ్వర మహాస్వామి జోడు రథోత్సవంలో పాల్గొనేందుకు కోసం, కంప్లీ మాజీ ఎమ్మెల్యే, టి హెచ్ సురేష్ బాబు పాదయాత్ర చేపట్టారు. కోళూరు క్రాస్ వద్దగల, బన్నీ మహంకాళి దేవస్థానంలో, విశేష పూజలు నిర్వహించి ఉదయం పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంప్లీ నియోజకవర్గంలోని ప్రజలు, సుఖశాంతులతో ఉండేందుకు, అందరికీ మంచి జరగాలని దృఢ సంకల్పంతో ఈ పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కంప్లీ,బిజెపి మండల అధ్యక్షుడు, వీరేష్, కంప్లీ, కురుగోడు ప్రాంతాల బిజెపి కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

గుంతకల్లు మనం న్యూస్ ఫిబ్రవరి 24:



గుంతకల్ మండలం కొంగనపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ పార్టీ కార్యకర్త ఎస్సీ వెంకటేష్ మృతికి సంతాపం తెలియజేస్తూ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు తెలియజేశారు మృతి చెందిన వెంకటేశులు వైయస్సార్ పార్టీకి వీర అభిమానిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడని ఆయన మృతి పార్టీకి కొరతగా భావిస్తున్నానని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వైయస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీఎమ్మెల్యే గాదిలింగప్ప గారి కుమారుడు చిన్న బాబు పేర్కొన్నారు స్థానిక వైసిపి కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిజెపి కార్యకర్తలు.



**బళ్ళారి, ఫిబ్రవరి 24, మనం ప్రతినిధి :**

బళ్లారి గ్రామీణ విభాగంలోని పలు గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బళ్లారి రూరల్ ఎమ్మెల్యే, బి నాగేంద్ర సమక్షంలో శనివార గ్రామానికి చెందిన వందలాది మంది బిజెపి కార్యకర్తలు పార్టీలోకి చేరారు అనంతరం వారు మాట్లాడుతూ, బిజెపి పాలనలో ఆశించిన మేరకు అభివృద్ధి జరగలేదని, పేదల సంక్షేమ పథకాలను పేదల దగ్గరికి చేర్చడానికి విపలత చెందిన నాయకుల తీరును చూసి, బిజెపిని వదిలి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే బి నాగేంద్ర వీరికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బళ్ళారి గ్రామీణ విభాగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మీ నల్ళి, చంద్రశేఖర్, కేవెల్ భీమ లింగ గణేష్ సిద్ధప్ప రమేష్, శేఖర్ సుంకయ్య మహేష్ శివకుమార్ మల్లప్ప ఈరన్న చిరంజీవి సంగనకల్ సుంకయ్య పంపన్న లతోపాటు వందలాది మంది పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో సీతారాముల ఆలయానికి భూమి పూజ





**• మండల వైసీపీ నాయకులతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే... మాల గుండ్ల శంకర్ నారాయణ...**

**గోరంట్ల ఫిబ్రవరి 24 మనం న్యూస్**

మండల పరిధి లోని జీనంవాండ్లపల్లి వద్దగల జగనన్న కాలనీలో 10 సెంట్ల స్థలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నిర్మాణానికి మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వై.యస్.ఆర్ వైయస్సార్సీపి అధ్యక్షులు,పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ మండల వైసీపీ నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు, ఈ సందర్భంగా జగనన్న కాలనీ మహిళలు ఎమ్మెల్యే శంకర్ నారాయణ కు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే శంకర్నారాయణ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీలలో దేవాలయాలు, మసీదులకు, చర్చ్ లకు,తదితర ప్రార్థన మందిరాలకు స్థలాలు కేటాయిం చడం ఎంతో అభినందనీయమని,గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలోసెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరు శంకర్ రెడ్డి,మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప యాదవ్, ఎంపీపీ ప్రమీల మూర్తి, సర్పంచులు సరోజ నాగేనాయక్, అశ్వత్ రెడ్డి, ప్రభాకర్ రావు, ముసల్ రెడ్డి, ఉప సర్పంచులు రాజారెడ్డి, శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూరు మొహమ్మద్, మాజీ పట్టణ కన్వీనర్ మేదర శంకర, కోట్లో రంగారెడ్డి, మరియు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన ఎంఎల్‌సి వై శివరాం రెడ్డి



**గుంతకల్లు మనం న్యూస్ ఫిబ్రవరి 24:**

గుంతకల్ పట్టణంలోని బీరప్ప స్వామి కళ్యాణమండపం నందు జరిగిన వైఎస్ఆర్సిపి నాయకులు కె మహదేవ్ కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబాబు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే...

**గోరంట్ల ఫిబ్రవరి 24 మనం న్యూస్**

శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్ నారాయణ వైసిపి నాయకులతో కలిసి మండల పరిధిలోని పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. గోరంట్ల పట్టణం లోని టీవీఎస్ షోరూం సమీపంలో సిరగంవాండ్లపల్లికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటశివారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం లో శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ మరియు మాలగుండ్ల మల్లికార్జున వైసిపి నాయకులతో కలిసి నూతన గృహప్రవేశకార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా గోరంట్ల మండలం, పూలగూర్లపల్లి యం.శివారెడ్డి కుమార్తె శ్రీమంతం కార్యక్రమం,మరియు బూదిలి గ్రామంలో కల్లుకుంట రామాంజనేయులు నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్యే శంకర్నారాయణ వైసిపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మణి శివశంకర్ రెడ్డి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, సర్పంచ్ సరోజ నాగేనాయక్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ పక్రుద్దీన్ , వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూరు మొహమ్మద్,.నాగభూషణ్ రెడ్డి, కోట్లో రంగారెడ్డి నరసింహారెడ్డి( సమర ) తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు ఆకస్మిక తనిఖీ..

**- అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందించాలి......ఐసిడిఎస్ పిడి లక్ష్మి కుమారి...**



**గోరంట్ల ఫిబ్రవరి 24 మనం న్యూస్:**

అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు చిన్నారులకు బాలింతలకు ప్రతి ఒక్కరికి నూరు శాతం పౌష్టికాహారాన్ని అందించాలని, పంపిణీలో ఎవరు నిర్లక్ష్యం చేయొద్దు అంటూ శ్రీ సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ శాఖ పిడి లక్ష్మి కుమారి సూచించారు, ఈ సందర్భంగా ఆమె మండలపరిధిలోని మందలపల్లి-1 మరియు మందలపల్లి - 2, ఖాజాపురం, గుంతపల్లి, గుమ్మయ్య గారి పల్లి అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రీస్కూల్ లను కేటాయించిన సమయానికి నిర్వహించాలని, వైయస్సార్ సంపూర్ణ యోజన పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఎలాంటి అవకతవకలు లేకుండా, అంగన్వాడి సిబ్బంది అందించాలని, ప్రధానంగా గర్భవతులు అంగన్వాడీ కేంద్రాల్లోని భోజనం చేసి వెళ్లేలా నాణ్యతగా వండి పెట్టాలని, మధ్యాహ్న భోజనం అందిస్తున్న సమయంలో క్యాల్షియం, పౌష్టికాహారం, పోషక పదార్థాలు ప్రతి ఒక్కరికి అందించాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బందిపై ఉందని , ఎవరు ఎలాంటి నిర్లక్ష్యం చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,బాధ్యతగా పనిచేసే అంగన్వాడీ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె కోరారు, పీడీ లక్ష్మి కుమారితో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన కేసీ హరి



**గుంతకల్లు మనం న్యూస్ ఫిబ్రవరి 24:**

గుంతకల్లు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు విశ్రాంత మండల విద్యా అధికారి కావలి నారాయణస్వామి కుమారుని వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేసీ హరి ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు వాల్మీకి రాము మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళల సమస్యల కోసం పోరాటాలు ఉధృతం చేయాలి....



• ఐద్వా సంఘం ఆధ్వర్యంలో మహిళా సదస్సు...

• ▪సదస్సుకు ముఖ్య అతిథిగా ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షురాలు దిల్షాద్..

**గోరంట్ల ఫిబ్రవరి 24 మనం న్యూస్**

మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని పాలసముద్రం గ్రామంలో మహిళా సదస్సు ఐద్వా సంఘం ఆధ్వర్యంలో గౌతమి అధ్యక్షతన గ్రామ మహిళలతో మహిళా సదస్సు సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ మహిళా సదస్సు సమావేశ కార్యక్రమానికి ఐద్వా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దిల్షాద్ హాజరయ్యారు. ఈ ఈ మహిళా సదస్సు సమావేశ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...ప్రస్తుతం పెరుగుతున్న మహిళా కార్మికులు, కర్షకులు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాల ఉధృతం చేయడానికి ఐద్వా మహిళా సంఘం ముందుంటుందని, ప్రభుత్వాలు మారుతున్నా మహిళల తలరాతలు మాత్రం మారలేదని, మహిళా రిజర్వేషన్లు , సమాన హక్కులు కోసం ఇప్పటికీ పోరాడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని, 1910 వ సంవత్సరంలో ఫిబ్రవరి మార్చి నెలలో ఒకరోజు మహిళా శ్రామికుల దినోత్సవం జరపాలని, ప్రపంచవ్యాప్తంగా అప్పటి మహిళా సంఘాలు అప్పటికే తీర్మానించాయని,ఈ దినోత్సవం కనీస వేతనంలో పని గంటలు తగ్గింపు, ఓటు హక్కు, సమాన హక్కులు ప్రధాన డిమాండ్లు గా ఉన్నాయని,ఆడవాళ్లకు మీకేం పని లేదా? నోరు మూసుకొని ఇళ్లలో పడి ఉండక... పాపము ఆడపిల్లలు వాళ్ళకేం తెలుసు! వాడు ఒట్టి ఆడంగి వెధవ.. వంటి పదాలను ఈ కంప్యూటర్ యుగంలో కూడా మనం వింటూనే ఉన్నామని సమాజంలో మహిళల రాజకీయ చైతన్యం, సంఘ చైతన్యం పెంపొందించేందుకు ఎప్పుడు ఐద్వా సంఘం ముందుంటుందని మహిళలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అచ్చమ్మ, వెంకటలక్ష్మమ్మ, గంగమ్మ, నాగలక్ష్మి, గంగమ్మ, అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.

# హలుకూరు గ్రామ సచివాలయంను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ కార్తీక్



**అమరాపురం,ఫిబ్రవరి 24,మనంన్యూస్:**

అమరాపురం మండలంలోని పంచాయతీ కేంద్రమైన హలుకూరు గ్రామ సచివాలయంను శుక్రవారం సాయంత్రం పెనుకొండ సబ్ కలెక్టర్ కె.కార్తీక్ తనిఖీ చేసారు.పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిస్కారానికి చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాల్సిందిగా ఆయన సిబ్బందికి పలు సూచనలు,సహాలునిచ్చారు.సమయపాలన పాటించాలని సిబ్బందిని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసే క్రమంలో ప్రభుత్వ నిబంధనలను తుచా తప్పకుండా పాటించాలని వెల్ఫేర్ అసిస్టెంట్ శివలింగప్పకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంఆర్ఐ లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, విఆర్ఓ శివకుమార్, సచివాలయ సిబ్బంది రంగనాథ్, హనుమంతరాయ, శృతి, సిందూర, తదితరులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి పట్టని మోడీ సర్కార్

• కేంద్ర విధానాలను ఎండగట్టిన అనంత సిపిఎం • ఆదాని అవినీతిని నీకు తేల్చాలని డిమాండ్




**అనంతపురం, ఫిబ్రవరి 24: (మనం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య విధానాలను అవలంబిస్తోందని అనంతపురం సిపిఎం నేతలు ధ్వజమెత్తారు. కేంద్రం విచక్షణ లేకుండా ప్రజలపై భారాలు మోపటాన్ని నిరసిస్తూ శుక్రవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏ పి రాష్ట్ర అభివృద్ధి పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతోందని సిపిఎం నగర కమిటీ కార్యదర్శులు నాగేంద్ర, ఆర్వీ నాయుడు, రామిరెడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు జరిగిన నష్టానికి వ్యతిరేకంగా, మరియు ఆదాని అవినీతిపై ,సంక్షేమ పథకాలు, సబ్సిడీలపై కోతలు విధించి చేయడం జరిగినది . ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పట్ల పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తోందని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఏ పీ రాష్ట్ర అభివృద్ధికి కేటాయించిన నిధులే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదాను నిరాకరించడమే కాకుండా విభజన హామీలను ఏ ఒక్కటి కూడా మోడీ ప్రభుత్వం అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకపోగా, పుండు పై కారం సరికాదని రాష్ట్రానికి ఇంత న్యాయం జరుగుతున్న పార్లమెంటులో మన రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు నోరెత్తి మాట్లాడుకోకపోవడం దారుణమని అన్నారు. ఏపీ రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. అదాని ఈ దేశ సంపదను దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి బిజెపికి ఏమాత్రం పట్టడం లేదని దీనికి కారణం నరేంద్ర మోడీ ఆదానికి అన్ని విషయాలలో సహకరిస్తున్నారని తెలిపారు.అదాని తప్పుడు కంపెనీలను సృష్టించి అంతర్జాతీయంగా భారతదేశానికి తలవంపులు తీసుకొచ్చాడని విమర్శించారు. చిన్న మదుపుదారులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు ,ఎల్ఐసి ని ముంచేశారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజలకు సంబంధించిన పకృతి వనరులను ఆదానిపరం చేస్తుండడం తీవ్రంగా వ్యతిరేకించాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో వేలాది ఎకరాల భూములను ఆదాని కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడం దారుణంగా ఉందని విమర్శించారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ఆదానిపట్ల మెతక వైఖరిగా ఉండడం ఈ రాష్ట్రానికి అన్యాయం చేసిన వారు అవుతారని ఇప్పటికైనా సిపిఎం పార్టీ చేస్తున్న ఆందోళనలో వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం పార్టీ, ఇతర పార్టీలు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు వెంకటనారాయణ, ప్రకాష్, వలీ ,ఇర్ఫాన్ ,గోపాలు, బాలకృష్ణ, మసూద్, ఎన్టీఆర్ శీన, రాజు, వరలక్ష్మి, ఏటీఎం నాగ రాజు, లక్ష్మీనారాయణ, కెవిపిఎస్ నాయకులు వెంకటేష్, రజక సంఘం నాయకులు నాగభూషణం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ రెడ్డి, ఇస్మాయిల్, వన్నూరప్ప, ఆది, అజాం, తదితరులు పాల్గొన్నారు.

# కుంచిటిగర సముదాయ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనంతరాజు కాంతారాజు



**మడకశిర,ఫిబ్రవరి 24,మనంన్యూస్:**

కర్నాటకలోని తుమకూరు జిల్లా,కొరటగెరె తాలూకు ఎలేరాంపుర కుంచిటిగర సంస్థాన మఠం సముదాయ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం కుంచిటిగర సంఘం అధ్యక్షుడు, బి.అనంతరాజు, సమాజసేవకుడు,కుంచితిటి వక్కలిగా సముదాయ నాయకుడు హలుకూరు కాంతారాజులు హాజరై మఠం సంస్థాన పిఠాధ్యక్షులు శ్రీశ్రీ డాక్టర్ హనుమంతనాథ స్వామిజీ వారి దీవెనలు అందుకున్నారు.ఈ సందర్బంగా అనంతరాజు,కాంతారాజు లకు సంస్థానం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాకప్పి, పూలహారం వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మధుగిరి ఎమ్మెల్యే వీరభద్రప్ప,లెగ్గెరె నారాయణస్వామి,మురళీదర్,ఆలప్ప,అమరాపురం కుంచిటివక్కలిగ సంఘం కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.

# కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షులుగా మారుతీ రెడ్డి



**రోద్దం ఫిబ్రవరి 24 మనం న్యూస్ :** మండలంలోని పెద్దగువ్వలపల్లి గ్రామానికి చెందిన వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మారుతి రెడ్డి జిల్లా కల్చరల్ విభాగం అధ్యక్షులుగా నియమించినందుకు పెనుగొండ ఎమ్మెల్యే మాలగుంట్ల శంకర్ నారాయణకు మారుతి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శంకర్ నారాయణ కు శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మారుతీ రెడ్డి ఎంపీపీ చంద్రశేఖర్ రవిశంకర రెడ్డి గోపాల్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 26న పావగడలో జరిగే గాలి జనార్దన్ రెడ్డి సభను జయప్రదం చేయండి

## - కల్యాణ రాజ్య ప్రగతి పార్టీ అభ్యర్థి నాగేంద్ర కుమార్

**మడకశిర,ఫిబ్రవరి 24,మనంన్యూస్:**

ఇదేనెల 26న ఆదివారం పావగడలో జరిగే కల్యాణ రాజ్య ప్రగతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గాలి జనార్దన్ రెడ్డి బృహత్ సమావేశంను జయప్రదం చేయాల్సిందిగా ఆ పార్టీ పావగడ అభ్యర్థి నేరలకుంటే నాగేంద్ర కుమార్ తెలిపారు.శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కర్నాటకలో కొత్త రాజకీయ పార్టీ స్థాపించిన తర్వాత తొలిసారిగా పావగడకు వస్తున్న శుభ సందర్బంగా భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.పావగడ పట్టణంలో పార్టీ కార్యాలయంను ప్రారంభిస్తారన్నారు.అనంతరం ఉదయం 11గంటలకు గురుభవనం పక్కలో ఉన్న మైదానంలో బృహత్



సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్, బిజెపి, జనతాదళ తదితర పార్టీలనుంచి భారీ ఎత్తున నాయకులు, ప్రముఖులు కల్యాణ రాజ్య ప్రగతి పార్టీలో చేరుతున్నందున వారికి పార్టీ కండువావేసి పార్టీ అధ్యక్షులు ఆహ్వానిస్తార న్నారు. కావున పావగడ తాలూకాలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బృహత్ సమావేశంను విజయవంతం చేయాల్సిందిగా నాగేంద్ర కుమార్ కోరాడు.ఈ కార్యక్రమంలో కల్యాణ రాజ్య ప్రగతి పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# చెరువులో పడి ఇద్దరు యువకులు మృతి



హిందూపురం రూరల్  మనం న్యూస్ ఫిబ్రవరి 24

హిందూపూర్ రూరల్ పూలకుంట చెరువులో ఇద్దరు యువకులు గల్లంతు అయ్యి  మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది ఈ సందర్భంగా గ్రామస్తుల కథనం మేరకు గురువారం ఉదయం ఐటిఐ విద్యార్థి చంద్ర కిరణ్(17) బేల్దారు పని చేసే తరుణ్(16) అనే యువకులు బహిర్భూమి చెరువు నీటిలోకి వెళ్లారు ఉదయం ఇంటి నుండి వెళ్లిన యువకులు రాత్రి అయిన ఇళ్లకు రాకపోవడంతో యువకుల తల్లిదండ్రులు ఆందోళనకు గురై గాలింపు చర్యలు చేపట్టారు శుక్రవారం ఉదయం గ్రామస్తులు యువకుల తల్లిదండ్రులు సమీప ప్రాంతాలంతా గాలిస్తూ చెరువు దగ్గరకు రాగా అక్కడ ఓ యువకుడి చెప్పు కనిపించడంతో నీటిలో పడినారేమని అనుమానం వచ్చి నీటిలో గాలించారు వెంటనే పోలీసులకు ఫైర్ సిబ్బందికి సమాచార అందించారు పోలీసులు ఫైర్ సిబ్బంది చెరువు నీటిలో గాలించగా ఇద్దరూ యువకులు మృతి చెందినట్లు తెలుసుకున్నారు వెంటనే యువకుల శవాలను వెలికి తీశారు బహిర్భూమికి వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు వెంటనే ఆ యువకుడిని రక్షించడానికి మరో యువకుడు ప్రయత్నిస్తూ నీటిలో ఇద్దరు చిక్కుకొని మృతి చెందినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఉన్నట్టుండి ఇద్దరి యువకులు నీటిలో పడే మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నేరుతో వి ల పించారు ఈ సంఘటనతో గ్రామంలో విషాదాచా యాలు అలంకొన్నాయి పోలీసులు కేసు నమోదు చేసుకుని యువకుల శవాలను పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కంటైనర్ ఇద్దరికీ తీవ్ర గాయాలు

చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 24 మనం న్యూస్:



స్థానిక మండల కేంద్రము జాతీయ ఎన్ హెచ్ 44 రహదారి బాబూలాల్ డాబా వై జంక్షన్ వద్ద శుక్రవారం ఎన్ ఎల్ 01 ఎన్ 6004 నెంబర్ గల కంటైనర్ లారీ ఏపీ 02 బి వై 0868 నెంబరు గల ద్విచక్ర వాహనాన్ని ఢీకొనింది ఈ సంఘటనలో చెన్నేకొత్తపల్లి మండలం ఎర్రంపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి లకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం అందించడానికి అనంతపురం ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కరాటే బెల్ట్ టెస్ట్ పరీక్ష లో ఉత్తీర్ణులైన జైన్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు



కదిరి ఫిబ్రవరి 24 మనం న్యూస్:

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి తాలూకా లో బేరుపల్లి లో గల జైన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఈ రోజు యునైటెడ్ షోటోఖాన్ కరాటే డో ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో కరాటే మాస్టర్ 5 ఫ్ డాన్ బ్లాక్ బెల్ట్ ,శ్రీ సత్యసాయి జిల్లా స్టైల్ ఛీఫ్ మాస్టర్ షాకిర్ ఆధ్వర్యంలో ఈ బెల్ట్ టెస్ట్ కార్యక్రమం జరిగింది,  ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జైన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జయగుప్త హాజరై విద్యార్థులకు కరాటే వలన కలుగు లాభాల గురించి విద్యార్థులకు తెలియజేసారు కరాటే వలన ఆత్మరక్షణ,ఆత్మ విశ్వాసం,ఆత్మ ధైర్యం,శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం,మేధా శక్తిని పెంపొందించే విధంగా మనకు కరాటే ఉపయోగపడుతుందని చదువుతోపాటు కరాటే క్రీడా స్కూల్ గేమ్స్ లో ఉందని రాబోయే కాలంలో కరాటే క్రీడా వలన మనకు స్పోర్ట్ కోటాలో కూడా మనకు మరెన్నో అవకాశాలు ఉన్నాయి అని కరాటే గురించి వాటిలోని లాభాల గురించి విద్యార్థులకు తెలియజేసారు. కలర్ బెల్ట్స్ లో 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు వారి వివరాలు 30 విద్యార్థులు ఎల్లో బెల్ట్ ను,10 విద్యార్థులు ఆరంజ్ బెల్ట్ ను,7 విద్యార్థులు గ్రీన్ బెల్ట్ ను,4 విద్యార్థులు బ్లూ బెల్ట్ ను,3 విద్యార్థులు పర్పుల్ బెల్ట్ ను సాధించినారు ఆ విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయురాలు జయ గుప్త చేతుల మీదుగా బెల్ట్ ని ప్రశంశ పత్రాన్ని విద్యార్థులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ కరాటే లో జైన్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీలలో మా విద్యార్థులు ప్రతిభ చూపారని ఇంత ప్రతిభను విద్యార్థులకు నేర్పించిన కరాటే మాస్టర్ షాకిర్ కి మెమెంటో,దుషాలువాతో సత్కరించారు,కరాటే కోచ్ చాందిని కి కలర్ బెల్ట్స్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయురాలు జయగుప్త, జైన్ స్కూల్ ఛీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ సాగర్ హై స్కూల్ ఇంచార్జి ఉమమహేశ్వర, లోయర్ క్లాస్ ఇంచార్జి జాఫర్,స్కూల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేసారు.

# అవినీతి అధికారులారా.. "తస్మాత్ జాగ్రత్త"

అనంతపురం ఫిబ్రవరి 24, మనం న్యూస్ :

రెవెన్యూ సిబ్బందిపై పక్కా సమాచారం అందిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని అనంతపురం ఆర్డీవో మధుసూదన్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న  సిబ్బందిని సూచనప్రాయంగా హెచ్చరించారు. శుక్రవారం ఆర్డీవో పత్రిక మూలకంగా ఒక బహిరంగ ప్రకటన విడుదల చేశారు.  తమ రెవెన్యూ డివిజన్ పరిధిలోని కొంతమంది అధికారులు, సిబ్బంది  అదే పనిగా ప్రజలను తగిన కారణం లేకుండానే పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని జిల్లా అధికారుల దృష్టికి వచ్చిందన్నారు. రెవెన్యూ అధికారులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, అవినీతి ఆరోపణలకు అవకాశం ఇవ్వకూడదని, మరీ ముఖ్యంగా ప్రజలకు జవాబుదారిగా పనిచేయాలని ఆదేశించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న పలువురు తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, వీఆర్వోలపై విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తమ అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏ రెవిన్యూ ఉద్యోగైన  అవినీతికి పాల్పడినచో ఆ సమాచారాన్ని తమ ఎస్ఎంఎస్, వాట్సప్  నెంబర్ 9493188807కు సమాచారం అందించాలని తెలిపారు. అట్లు సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి సంబంధిత అధికారులపై విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా వారికి తగిన న్యాయం చేస్తామని ఈ సందర్భంగా అనంతపురం ఆర్డీవో అనంతపురం రెవెన్యూ డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు.



# వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి

### శింగనమల నియోజకవర్గ ద్విసభ్యకమీటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, ఫిబ్రవరి 24 మనం న్యూస్:

శింగనమల మండలం వెస్ట్ నరసాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాడి క్రిష్ణరెడ్డి కుమారుడు దాడి రాజశేఖరరెడ్డి %ఢ% వాసవి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శింగనమల నియోజకవర్గ ద్విసభ్యకమీటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి  తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్ మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బండి బాలరాజు, పార్లమెంటు బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, ప్రసాద్ నాయక్, రంగస్వామి, శీనానాయక్, రత్నమయ్య, ప్రసాద్, జంగంశెట్టినవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఆదానీలు దేశ ఆర్థిక వ్యవస్థ కే ప్రమాదం...

### ఉపాధి హామీ నుండి కూలీలను దూరం చేస్తున్న కేంద్ర బడ్జెట్...

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 24 మనం న్యూస్:

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు దేశ వ్యాప్త నిరసనలో భాగంగా ధర్నాను నిర్వహించింది.ఈ ధర్నాకు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప సిపిఎం మండల కార్యదర్శి ఆర్ కుళ్లాయప్ప, పార్టీ మండల నాయకులు సి నాగేంద్ర,నాగరాజు, అభి, చంటి, సుబ్బాలు, అంకాలు, బద్రీ నరసింహులు, సుంకయ్య, పెద్ద పుల్లయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులను భారీగా తగ్గించింది.దీనివల్ల అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లా ఉపాధి కూలీలకి పనులు దొరికే అవకాశాలు తగ్గుతాయి.వ్యవసాయ రంగానికి ప్రధానంగా ఎరువుల సబ్సిడీకి బడ్జెట్లో కోత వల్ల ఎరువుల ధరలు పెరుగుతాయి.ఆహార సబ్సిడీకి కోత ఉండటం వల్ల రాబోవు కాలంలో రేషన్ కార్డులు తగ్గించే ప్రమాదం ఉంది.రైతులకు సంబంధించి పి ఎం కిసాన్ కు నిధులు తగ్గించడం వల్ల రైతు భరోసా ప్రమాదంలో పడుతుంది.రైతులు సకాలంలో చెల్లించిన రుణాలకు ఇచ్చే రాయితీని కేంద్రం తగ్గించటం వల్ల సున్నా వడ్డీ రాదుబడ్జెట్లో 12 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తే,రైతులు, కూలీలు కార్మికులకు కష్టజీవులకి కోతలు పెట్టడం వల్ల రాబోవు కాలం మరింత ఆర్థిక సంక్షోభానికి ఆకలి చావులు రైతుల



ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉంది.మరోవైపున మోడీ ప్రభుత్వం అదాని ఆర్థిక అరాచకత్వాన్ని బట్టబయలు చేసిన హిడేన్బర్గ్ సంస్థ వల్ల దేశంలో నరేంద్ర మోడీ అదానీల మిత్ర బంధం దేశ సొమ్మును సంపదను కొల్లగొట్టుతున్నది.గాలి బుడగ ల లాంటి కంపెనీలను సృష్టించి ఎల్ఐసి ఎస్బిఐ ల ద్వారా అప్పులు ఇప్పించి దేశ సంపద ఆదానికి కట్టబెట్టడం వల్ల ఎల్ఐసి ఎస్బిఐ లు ప్రమాదంలోకి నెట్టబడుతున్నాయి.ఈ దేశంలో నిబంధనలకు విరుద్ధంగా విమానాయాశ్రయాలు, పోర్టులు, రోడ్లు, విద్యుత్తు, అడవులను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడంతో దేశం సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది. నరేంద్ర మోడీ 2002లో గోద్రా రైలు దుర్ఘటన జరిగిన సందర్భంలో పోలీసులను దాడులు చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నివారించాడని బీబీసీ కథనానికి సమాధానం చెప్పలేక ఐటీ పేరుతో దాడులు చేయడం దుర్మార్గం. హిడెన్ బర్గ్  సంస్థ కథనాలకు సమాధానం చెప్పకుండా దేశ ఆర్థిక వ్యవస్థ పై దాడి అని దుర్మార్గమైన దుష్ప్రచారాన్ని అదానీ సంస్థలు చెప్పడం దేశ ఆర్థిక అరాచకత్వానికి పాల్పడిన విషయంలో మోడీ ఒక్క  మాట్లాడుకుండా ఉండడం దేశానికి ప్రమాదం అన్నారు.

# వ్యవసాయ పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



వ్యవసాయ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు



మొక్కజొన్న పంటలో పురుగులు

**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి24 న్యూస్:** మండల పరిధిలోని సున్నం పల్లి గ్రామములో మొక్కజొన్న పంటను సాగుచేసిన ఉరవకొండ మాబు. మరియు ఉరవకొండ హుసన్నప్ప రైతుల పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మొక్కజొన్న పంటలో రైతులందరూ ఎరువులు తప్పక వాడాలని వారు సూచించారు,ఇందులో భాగంగా పంట విత్తేటప్పుడు మరియు 30 రోజులకు ఒకసారి 45 రోజులకు ఒకసారి 60 రోజులకు ఒకసారి 35 కేజీల చొప్పున యూరియా వెయ్యాలని సూచించారు .150 కేజీలు ఎస్ఎస్పి మరియు 30 కేజీల ఎంఓపి దుక్కిలోనే వెయ్యాలని రైతులకు సూచనలు ఇచ్చారు. అదే పొలంలో కత్తెర పురుగులను ఆశించిన మొక్కలను పరిశీలించి ఎమ్మామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు ఒక ఎకరానికి వేసుకోవాలని సూచించారు, లేదా క్లోరి ఫైర్ఫాస్ 500 ఎంఎల్ ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కత్తెర పురుగు చివరి దశలో ఉన్నప్పుడు విషపు ఎరలను వాడాలని సూచించారు. తరువాత తిప్పేపల్లి గ్రామం నందు బి వెంకటర మణ నాయక్ అనే రైతు సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ పంటలో ఆకు ఎండు తెగులు గుర్తించారు,ఆకులపై పొడవైన బూడిద రంగుతో కూడిన ఆకుపచ్చ లేదా గోధుమ వర్ణపు మచ్చలు కనిపిస్తాయి. వీటి నివారణ కొరకు టిల్ట్ 200 మి.లీ లేదా మ్యాన్కో జబ్ 400 గ్రాములు పిచ్చికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి రీసెర్చ్ స్టేషన్ నుంచి వచ్చిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వేమన, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ నీలిమ, సహాయ వ్యవసాయ సంచాలకులు కదిరి ఎస్.సత్యనారా యణ, మండల వ్యవసాయ అధికారి ఎస్ ఇలియాజ్ మహమ్మద్ , ఆర్.బి.కె ఇన్చార్జులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం

- వైస్సార్సిపి సర్పంచు లు, ఎంపిటిసిలతో కొండూరు వేణుగోపాల్ రెడ్డి

- కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం



**చిలమత్తూరు మనం న్యూస్ ఫిబ్రవరి 24 :** పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేద్దామని వైఎస్ఆర్సిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.. ఆయన శుక్రవారం చిలమత్తూరు మండలంలో పర్యటించి పలువురుసర్పంచులు, ఎంపీటీసీ లు,నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు... తొలుత పలగలపల్లి కి వెళ్లి సర్పంచ్ శంకర్ రెడ్డి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడా రు.అన్ని విధాలా అండగా ఉంటామన్నారు... కోడూరు ఎంపీటీసీ మంజు నాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు..అనంతరం ఆయన చిలమత్తూరు పంచాయితీ నాయకులలో సమావేశమయ్యారు... రామకృషా ణరెడ్డి, హరీష్, షాకీర్,నాగరాజు స్వామి, హనుమంత్ రెడ్డి లతో మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను, నాయకులను ఎన్నటికీ పార్టీ విస్మరించదన్నారు..ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అందరినీ ఆదరిస్తారని అందుకు తనది హామీ అని భరోసా ఇచ్చారు.. త్వరలోనే ఎంపీటీసీ లు, సర్పంచ్ల సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు... కార్యక్రమం లో కోడూరు సర్పంచ్ మురళి మోహన్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధికి పాటుపడతా మల్లెల జయరాం

**అమడగూరు, మనం న్యూస్,ఫిబ్రవరి 24:**

బీసీల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఉమ్మడి అనంతపురం జిల్లా వడ్డెర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల జయరాం పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని ఓ శుభకార్యానికి హాజరైన మల్లెల జయరాం స్థానిక వడ్డెర సంఘం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం లో బీసీల అభివృద్ధికి సాయి శక్తుల పోరాడుతానని ఆయన తెలిపారు. బీసీల అభివృద్ధికి గత 20 సంవత్సరాలుగా వారి వెంట ఉండి బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు, బీసీలు తొలిత తమ తమ పిల్లలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దితే బీసీలు ముందుకు పోతారన్నారు, అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు బీసీలకు అందాలన్నారు. రాబోయే రోజుల్లో బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు వెళ్లాలన్నారు, భవిష్యత్తులో బీసీలు ఐకమత్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం గట్టిగా కృషి చేయాలి అన్నారు. అందుకోసం నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు వల్లిపి కిష్టప్ప,మాజీ ఎంపీపీ రామచంద్ర, తిరుపాల్, నాగరాజు, సుధాకర, రామచంద్ర,తదితరులు పాల్గొన్నారు.





## సుంకలా పార్వతీదేవి రథోత్సవానికి హాజరైన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి.

**విడపనకల్లు ఫిబ్రవరి 24 మనం న్యూస్ ) :** విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో సుంకులా పార్వతి దేవి రథోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్సీ ముఖ్య అనుచరుడు మలింగన్న వచ్చిన భక్తాదుల అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. గజమాలతో ఎమ్మెల్సీని సత్కరించి, దేవి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని గ్రామ ప్రజలకు అందరిని చల్లగా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు.

## రైతు ఆత్మహత్యాయత్నం

మొదటి పేజి తరువాయి

ఉపయోగించే పురుగుల మందుయూ తన తోట వద్దే సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు హుటాహు టీన 108 అంబులెన్సుకు సమాచారం ఇచ్చి అందులో వైద్య చికిత్సల కోసం స్థానిక పీ హెచ్ సికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య సేవలకోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు.

## మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

- కార్యదర్శి పోతులయ్య



**రాప్తాడు మనం న్యూస్ ఫిబ్రవరి 24 :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తగిన బడ్జెట్ ను కేటాయించకుండా రాష్ట్ర అభివృద్ధి పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతోందని సిపిఎం మండల కార్యదర్శి పోతలయ్య పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్ లో ఎపి కి జరిగిన నష్టానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ శుక్రవారం రాప్తాడు మండల కేంద్రం నందు సిపిఎం పార్టీ నాయకులు రైతులు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహిం చి, తాహాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం తాహాసిల్దార్ లక్ష్మీ నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హొదాను నిరాకరించడమే కాకుండా విభజన హామీలను ఏ ఒక్కటి కూడా మోడీ ప్రభుత్వం అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వలేదు.రాష్ట్రానికి ఇంత న్యాయం జరుగుతున్నా పార్లమెంటులో మన రాష్ట్రానికి చెందిన సభ్యులు నోరెత్తి మాట్లాడుకోక పోవడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి నరేష్ రామాంజనేయులు లింగమయ్య వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

## 40 మీటర్ల క్లాక్ టవర్ ప్రారంభం




**రాప్తాడు మనం న్యూస్ ఫిబ్రవరి 24 :** ఈ రోజు గోల్డెన్ గ్లోబ్ ఇన్ఫ్రా వారి ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హార్మొనీ సిటీ అనంతపూర్ లో 40 మీటర్స్ ఎత్తైన క్లాక్ టవర్ ప్రారంభోత్సవం మరియు సిగ్నేచర్ టవర్స్ అపార్ట్మెంట్ ప్రారంభోత్స వం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్బోన్ మొబైల్స్ చైర్మన్, శ్రీ సుధీర్ హాసిజ గారు పాల్గొని 40 మీటర్స్ ఎత్తైన క్లాక్ టవర్ మరియు సిగ్నేచర్ టవర్స్ ని ప్రారంభించినారు. హార్మొనీ సిటీ ఆంధ్ర ప్రదేశ్ లోనే అతి పెద్ద మెగా టౌన్ షిప్, 150 ఎకరాలలో నిర్మితం అవుతోంది, ఇంటెర్నేషన్ స్కూల్, హాస్పిటల్, కన్వెన్షన్ సెంటర్, మాల్, ఐ.టి కంపెనీస్, ఓపెన్ ప్లాట్స్, విల్లాస్, అపార్ట్మెంట్స్ తో సకల సౌకర్యాలు కల్పిస్తున్న వెంచర్, గోల్డెన్ గ్లోబ్ అధినేత శ్రీ ఎన్. రవి కుమార్ అధ్వర్యం లో వెంచర్ శర వేగంగా అభివృద్ధి జరుగుతూ ఉంది.

## ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్ఐ గోపీనాథ్



**ఓబుల దేవర చెరువు ఫిబ్రవరి24 మనం న్యూస్:** ప్రస్తుత సమాజంలో ఆన్లైన్ మోసాలు అధికమ య్యాయని ప్రజలు వాటి పట్ల అప్రమ త్తంగా ఉండాలని ఎస్సై గోపీనాథ్ సూచించారు, మండల పరిధిలోని దిగువ పల్లి గ్రామంలో ఆయన శుక్రవారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించిన తమకు ఆన్లైన్లో పార్సెల్ వచ్చింది ఓటిపి తెలపాలి అని వచ్చిన వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామ పోలీసులని డైల్ 100 గాని సమాచారం అందించాలని ఆయన గ్రామస్తులకు సూచించారు, అలాగే గ్రామాల్లో ఎటువంటి తగాదాలకు వెళ్లకుండా అందరూ సంతోషంగా ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో బిసిలకు పెద్దపీఠం

- **బిసిల పక్ష పాతి వైఎస్ జగన్మోహన్ రెడ్డి**
- **బిసిల ద్రోహి చంద్రబాబు చైర్మన్ డాక్టర్ నళిని**

**మడకశిర,ఫిబ్రవరి 24,మనంన్యూస్:**

వైసిపి పాలనలో బిసి లకు పెద్దపీఠం వేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బిసిల పక్షపాతిగా నిలిచారని రాష్ట్ర కుంచిటివక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బి.నళిని తెలిపారు.శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో 11మంది బిసి వర్గంనకు చెందిన వారికి అవకాశం కల్పించిన విషయం తెల్సిందేనన్నారు.రాజ్య సభకు నలుగురు,లోక్ సభకు 6మందిని పంపించగా 21మంది ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. 32మందికి జనరల్ కార్పొరేషన్ చైర్మన్లుతో పాటు కొత్తగా 56 వివిధ బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికీ చైర్మన్ లను,667మంది డైరెక్టర్లను 12మంది జడ్పీ చైర్మన్లు,9మంది నగర మేయర్లు,7మంది ఉప మేయర్లు,44మంది మున్సిపల్ చైర్మన్లు,289మంది నగర కార్పొరేటర్లు,289మంది మున్సిపల్ కౌన్సిలర్లు, 841మంది జడ్పీటీసీలు,211మంది ఎంపీపీలు, 237మంది వైస్ ఎంపీపీలు,523మంది ఎంపీటీసీలుగా 2,791మంది బిసి లకుఅవకాశం కల్పించడం జరిగిందన్నారు.నియమించడం జరిగిందన్నారు.175మంది వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు,268మంది డైరెక్టర్లు,వెయ్యి మంది సింగల్ విండో అధ్యక్షులు,10మంది జిల్లా సహకార బ్యాంక్,జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్లు,23మంది డిసిసిబి లలో డైరెక్టరలుగా,23మంది డి సిఎంఎస్ డైరెక్టర్లు,33మంది వివిధ దేవాలయాలలో ట్రస్టిలుగా,రాష్ట్ర గ్రంథాలయలాల చైర్మన్ లుగా బిసిలను నియమించి సిఎం వైస్



జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని చైర్మన్ నళిని స్పష్టంగా వివరించారు. సిఎం మాజీ టిడిపి అధ్యక్షులు చంద్రబాబు బిసిల వ్యతిరేకిగా వ్యవహారిస్తూ బిసిలను తోకలు కత్తిరిస్తానని, తోలు తీస్తానని,దురంకారంతో అవమానపర్చిన విషయం తెల్సిందేనన్నారు. తాము ఎదుర్కొం టున్న సమస్యలను చెప్పుకోవడానికి నాయిబ్రా హ్మణులు అమరావతికి వస్తే మీ తోకలు కత్తిరిస్తామని,ఏం ఎక్కువగా మాట్లాడు న్నారని బాబు బెదిరించిన విషయం వాస్తవం కదాఅం టూ ఆమె ప్రశ్నించారు.విశాఖలో మత్స్య కారుల ను తాటతీస్తా, తోలుతీస్తా అంటూ బెదిరించడం మర్చిపోయారా అంటూ నిలదీశారు. జడ్జిల పదోన్నతుల్లో బిసిలను అడ్డుకుంటూ లేఖలు వ్రాసి జడ్జిల పదోన్నతులను అడ్డుకుని బిసిలకు తీవ్ర అన్యాయం చేసిన చంద్రబాబును ఏమనా లో అర్థం కావడంలేదన్నారు. ఎస్సీ కులాల్లో పుట్టాలని ఎవరన్నా అనుకుం టారా అన్నది చంద్రబాబు మార్కు సామాజిక న్యాయమ న్నారు.మంచి అన్నది మాల అయితే,మాలనేనగుదు ను అన్నది జగన్ చెప్పిన సామాజిక న్యాయమన్నారు. మైనార్టీలకు,ఎస్టీలకు మొక్కుబడిగా చివరి ఆరునెలల్లో మంత్రిపదవులు ఇవ్వడం బాబు మార్క్ సామాజిక న్యాయమైతే అదేవర్గానికి ముందునుంచి వారికి రెండు మంత్రిపదవులతో పాటు మండలిలల్లోను పెద్ద పీఠవేయడం జగన్ మార్క్ సామాజిక న్యాయమన్నారు.బిసిల ద్రోహిగా పేరొందిన చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో బిసి వర్గాలు తమదైన శైలిలో గుణపాఠంనేర్పడం తథ్యమని చైర్మన్ నళిని జోష్యం చెప్పారు.

# సాధారణ సర్వసభ్య సమావేశం






## కొంతమంది సర్పంచులు ఎంపీటీసీలు సమావేశానికి డుమ్మా

**సమావేశానికి హాజరుకాని మండల అధికారులపై కఠిన చర్యలు**

**గదిలో ఖాళీగా ఉన్న చైర్లు**

**రొద్దం ఫిబ్రవరి 24 మనం న్యూస్ :**

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ ఎమ్మార్వో అనంతచారి జడ్పిటిసి పద్మకులప్ప పాల్గొన్నారు ఎంపీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరుకాని మండల అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు వచ్చే సాధారణ సర్వసభ్య సమావేశానికి అందరూ హాజరై విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు అదేవిధంగా మండల అధికారులు ప్రజా సమస్యలు పై దృష్టి సాధించాలని తెలిపారు అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై కలెక్టర్ నోటీసులు అందజేస్తామని పేర్కొన్నారు ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్పంచులకు ఎంపీటీసీలకు వారి యొక్క సమస్యలను తీరుస్తూ ముందుకు సాగాలని తెలిపారు ముఖ్యంగా ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ విద్యాశాఖ రవాణా శాఖ ఎక్సేంజ్ శాఖ రహదారుల శాఖ ఆర్టికల్చర్ వీరుపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఉపాధికి సంబంధించి అవకతవకలు జరుగుతున్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని ఏపీఓ గారికి తెలిపారు అదేవిధంగా చిన్నకోటిపల్లి గ్రామానికి మరువ వెంటనే వాటిని మరమ్మతులు చేపట్టి పరిష్కారం మార్గం చూపాలని అధికారులు కోరారు జడ్పిటిసి పద్మ అక్కులప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఆమె తెలిపారు ముఖ్యంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పేర్కొన్నారు సర్పంచులు మాట్లాడుతూ ఉపాధికి సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్లకు సరైన జీతాలు అందడం లేదని ఏపీఓ గారితో వాగ్దానానికి దిగారు వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు నీటి పారుదల శాఖ అధికారులు మాట్లాడుతూ నీటికి సంబంధించి గ్రామాల్లో ఎక్కడైనా సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని సమావేశంలో పేర్కొన్నారు. వ్యవసాయం సంబంధించి పప్పు సెనగలు 100% కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు సింగల్ విండ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు.







# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

### కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి

**కదిరి ఫిబ్రవరి24 మనం న్యూస్:**

కదిరి మున్సిపాలిటీ లో శుక్రవారం 6వ, 7వ మరియు 8వ వార్డుల పరిధిలో స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో గృహ సారథులతో మరియు సచివాలయ కన్వీనర్లతో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి మరియు %ఎజచీ=×% విద్యా సంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథరెడ్డి ల తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డి మరియు ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థిగా ఎం.వి. రామచంద్రారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నారన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయినదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్న అభ్యర్థులను గెలిపించే బాధ్యత జగనన్న మనమీద ఉంచారని తెలిపారు. ప్రథమంగా ఓటర్ ను గుర్తించాలని, గుర్తించిన ఓటర్లను ఒకటికి రెండుసార్లు కలసి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. జగనన్న ప్రభుత్వానికి మునుపటి ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని వివరించాలన్నారు. ఓటు ఏ విధంగా వేయాలి అన్న అంశంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని, మొదటి ప్రాధాన్యత ఓటును మాత్రమే వేయించే విధంగా చూడాలన్నారు. సమన్వయంతో సమిష్టిగా కృషి చేసి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకొనే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# కొండూరు లో మమేకం కార్యక్రమం

### - కార్యక్రమం లో పాల్గొన్న చౌళూరు మధుమతి రెడ్డి



**ఫిబ్రవరి24 మనం న్యూస్:**

ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలకు సేవ చేయడం కోసం వైఎస్ఆర్సిపి నాయకుడు స్వర్గీయ చౌలూరు రామకృష్ణారెడ్డి అక్క వైఎస్ఆర్సిపి నాయకురాలు మధుమతి రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా మమేకం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం లేపాక్షి మండల లోని కొండూరు గ్రామం లో జరిగింది.మధుమతి రెడ్డి ఈ గ్రామాన్ని సందర్శించి ప్రజా సంక్షేమం గూర్చి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి మధుమతి రెడ్డి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయి వాటి వల్ల సంతృప్తి చెందుతున్నారా లేదా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలతో అడిగి తెలుసుకున్నారు.గత టిడిపి ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఎలక్షన్ లు దగ్గరకు వచ్చినప్పుడు మాత్రమే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను మోసం చేశారని అన్నారు. అయితే ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉండి కుల మత వర్గ పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని తెలిపారు. మాయమాటలు చెప్పే టిడిపిని నమ్మకుండా ప్రజలకు సేవ చేసే వైఎస్సార్ సీపీ నమ్మి రాబోవు ఎన్నికల్లో మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ బాణాల శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి,సింగల్ విండో రంగనాథ్, వైస్ ఎంపీపీ రామాంజి ,ఎరప్పరెడ్డి, బీసీ నాయకుడు నరసింహులు,ఆదినారాయప్ప,కృష్ణ రెడ్డి, గణేష్ రెడ్డి,బాబు రెడ్డి,నరసింహ రెడ్డి, శంకర్ రెడ్డి, రామప్ప సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన

- భూమిరెడ్డిని గెలుపు కోసం అందరూ కృషి చేద్దాం
- యువగళం పాదయాత్ర విజయవంతం చేద్దాం
- తెదేపా శ్రేణులకు మాజీ మంత్రి పిలుపు
- భూమి రెడ్డికి మద్దతుగా ప్రచారం

**– మాజీ మంత్రి పల్లె**



**పుట్టపర్తి, కదిరి ఫిబ్రవరి 24 మనం న్యూస్ :**

రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలన సాగిస్తోందని మాజీ మంత్రి పుట్టపర్తి టీడీపీ నియోకవర్గ ఇన్చార్జి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అయన పుట్టపర్తి నియోజవర్గ తెలుగుదేశం శ్రేణులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.నియోజవర్గ కమిటీతో పాటుగా అన్ని అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జిలతో పాటు నియోజవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన తెలుగుదేశం శ్రేణులును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనుమరుగైపోతుందన్నారు. అవినీతి కేసుల్లో జైలుకెళ్లిన వారు ముఖ్యమంత్రులు అయితే పరిపాలన ఐదే విధంగా ఉంటుందన్నారు.మరో వైపు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక పోతున్నారని, అన్నారు,త్వరలోనే నారా లోకేష్ పాదయాత్ర పుట్టపర్తి నియోజకవర్గంలో జరగుందని, దాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు,మార్చి 13న జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి విజయం కోసం తెలుగుదేశం శ్రేణులు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలపునిచ్చారు.కాగా సమావేశం అనంతరం పుట్టపర్తిలో పలు కార్యాలయాల్లో భూమి రెడ్డికి మద్దతుగా అయన పలువురు తెలుగుదేశం నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు .కరపత్రాలు పంచుతూ మొదటి ప్రాధాన్యత ఓటు తెలుగుదేశం అభ్యర్థికి వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పల్లె తో పాటు ఐటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొంపల్లి శ్రీకాంత్, టిడిపి సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, హిందూపురం పార్లమెంటరీ రైతు మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, తెలుగుదేశం పార్టీ సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప,నియోజవర్గ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ బాధ్యత తో పని చేయండి

**-రోగుల పట్ల నిర్లక్షం వహిస్తే చర్యలు తప్పవు**

**- డి ఎం,హెచ్ ఒ కృష్ణారెడ్డి**

**లేపాక్షి మనం న్యూస్ ఫిబ్రవరి 24:** లేపాక్షి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం నాడు జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి అకస్మిక తనిఖీలు నిర్వహించారు.అక్కడి సిబ్బంది సమయ పట్టిక వివరాలు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిల్వ ఉన్న మెడిసిన్ వివరాలు ,ప్రజలకు అందుబాటులో ఉన్నాయా లేవా అని ఆరాతీశారు .అనంతరం ఆయన సిబ్బంది తో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నికి వచ్చే రోగులను అప్యాయంగా పలకించాలని ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో కూడా రోజులకు వైద్యం చేసిన తరువాత వేరే చోటకు రెఫర్ చేయాలని ఆయన తెలిపారు .సిబ్బందికి ప్రభుత్వం ఇచ్చిన మొబైల్ సిమ్ నంబర్స్ అన్ లో ఉంచుకోవాలని తెలిపారు .ప్రభుత్వం నుంచి వచ్చే మందులు ప్రతి ఒక్కటి రోగులకు అందించాలని ఆయన తెలిపారు. రోగుల పట్ల నిర్లక్షం వహించినా లేదా అసభ్యకరంగా మాట్లాడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు సేవ చేయడానికి మనకు దేవుడు ఇచ్చిన వరమని ప్రతి ఒక్కరూ బాధ్యత తో పని చేయాలని అని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చిరంజీవి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# ధర్మవరంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం.

మొదటి పేజీ తరువాయి

పురాతన కాలం నాటి ఇలాంటి బ్యాంకులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక భద్రత ఉంటుందన్నారు.పాతకాలం నాటి బ్యాంకుల్లో వినియోగదారులకు విలువ కూడా ఉంటుందన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో వినియోగదారులకు ప్రాధాన్యత అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ బ్యాంకులో వినియోగదారులకు అవసరమైన అన్ని రకాల సేవలు అందిస్తున్నారన్నారు. జాతీయ స్థాయి బ్యాంకుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవడం వల్ల సమయానికి ఆర్థిక సహాయం వస్తుందన్నారు.ఎలాంటి ముందస్తు డబ్బు చెల్లించకుండా వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. బ్యాంకులు అనేవి డబ్బులు వేసి తీసుకునేందుకే కాకుండా మన జీవితంలో అన్ని రకాల అంశాలతో పెనవేసుకు పోయాయన్నారు. ఆర్థికపరమైన అన్ని రకాల అంశాలను ఇంటి వద్దకే వచ్చి బ్యాంకులు అందిస్తున్నాయన్నారు. పట్టుపరిశ్రమకు దేశంలోనే ధర్మవరం ప్రసిద్ధిగాంచిందన్నారు.ఇక్కడ మంచి వినియోగదారులు ఉన్నారని, కనుక పాత బ్యాంకులను ప్రోత్సహించాలన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ హెడ్ మహమ్మద్ మాక్సూద్ అలీ మాట్లాడుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ 10,500 బ్రాంచులు, 13,500 పై ఏటిఎంలు, రు.20 లక్షల కోట్లు వ్యాపారంతో దేశంలోనే రెండవ అతి పెద్ద బ్యాంక్ గా నిలిచిందన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలు అందరూ సద్వినియోగం చేసుకొని బ్యాంకు అభివృద్ధికి పాటుపడాలన్నారు. బ్యాంక్ మేనేజర్ జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ కి రాష్ట్రంలో ఇప్పటికే 134 బ్రాంచ్ లు వుండగా, మరో 20 కొత్త బ్రాంచీలు ప్రారంభిస్తామన్నారు. బ్యాంక్ ప్రస్తుతం గృహ, వాహన, బంగారు అభారణలపై రుణాలను అతి తక్కువ వడ్డీ రేట్లకే అందజేస్తోందని మరియు మార్చి 31 వరకు ఎటువంటి ప్రాసెస్సింగ్/ డాక్యుమెంటేషన్ చార్జీ లు ఉండబోవన్నారు. కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ హెడ్ మధుసూదన్, ఆర్డీఓ తిప్పేనాయక్, తహసీల్దార్ యుగేశ్వరిదేవి, పట్టణ ప్రముఖులు జగదీష్ బాబు, అనంతపురం విద్యావేత్త పల్లె రామకృష్ణ రెడ్డి, పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

# నార్పల రెవెన్యూలో... అన్నదాతల అగచాట్లు!!

**అనంతపురం( నార్పల) ఫిబ్రవరి 24, మనం న్యూస్ :**

ఏ పని మీద వచ్చారో ఎందుకోసం వచ్చారు అని అడిగే వారే లేరని రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు, ఏ చిన్నపాటి పని కోసం అయినా చెప్పులు అరిగేలా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగిన మా గోడు వినే రెవెన్యూ సిబ్బంది కరువయ్యారని కార్యాలయానికి పని నిమిత్తం వచ్చిన రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. రైతే దేశానికి వెన్నెముక. రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు తగిన కార్యాచరణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం వారికోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేస్తూ, రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు, రెవెన్యూ ఉన్నత అధికారులు కూడా పదేపదే వల్లే వేస్తూ ఉంటారు. అయినా ఫలితం లేకుండా పోయిందని నార్పల మండలం రైతులు వాపోతున్నారు. నార్పల రెవెన్యూ కార్యాలయంలో ఒక విఆర్ఏ, సీనియర్ అసిస్టెంట్ తప్పించి కార్యాలయంలోని కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయని రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఎవరు కార్యాలయంలో కనిపించక పోవడంతో సీనియర్ అసిస్టెంట్ ని మేడం డి టి సార్,ఎమ్మార్వో సారు కార్యాలయానికి వచ్చారా లేదా అని అడిగితే సీనియర్ అసిస్టెంట్ వారిని కనీస మర్యాద లేకుండా చీదరించుకుంటూ ఉండడం బాధాకరం, రైతు లేనిదే రాష్ట్రం లేదని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉపన్యాసాలు దంచుతుంటే నార్పల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది మాత్రం ఎవరైతే మాకేంటి మేము వచ్చే వరకు ఉండాల్సిందే అన్నట్టు వ్యవహరించడం రైతులు జీర్ణించుకోలేక నెలల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నామని వారు తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు, పైసలిస్తే మాత్రం వారికి రాచ మర్యాదలు నిర్వహిస్తూ వారి పని వీలైనంత తొందరగా పూర్తి చేస్తారని రైతులు వారి ఆవేదన వెళ్ళబుచ్చారు, రైతే రాజు రైతు లేకపోతే దేశం లేదంటూ రాజకీయ నాయకులు ఉపన్యాసాలు దంచుతుంటే రెవెన్యూ కార్యాలయం సిబ్బంది మాత్రం రైతు నీ చిన్న చూపు ధోరణిలో చూస్తున్నారని కార్యాలయానికి వచ్చిన రైతులు కన్నీటి పర్యంతమయ్యారు, ఒక రైతు నార్పల పొలం 563 సర్వే నెంబర్లు నాకు సంబంధించిన భూమి ఉందని నాకు తెలియకుండానే అడంగల్ వన్ బి రాకుండా తీసివేశారని ఐదు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న నా మొర వినే రెవెన్యూ సిబ్బంది కరువయ్యారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు, సిబ్బంది మారుతున్నారు కానీ నాకు మాత్రం ఎవరూ పని చేసి పెట్టడం లేదని ఆయన పత్రికా విలేకరుల ముందర కన్నీటి పర్యంతమయ్యారు, రైతులు కోర్టు వాయిదాలకు తిరిగినట్టు నార్పల రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న పాపం అని కరుణ చూపించే రెవెన్యూ సిబ్బంది కరువయ్యారనే నార్పల మండలంలోని రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఎవరో ఒకరు రాకపోతారా మా కష్టాలు తీర్చక పోతారా అని దేవుని ప్రార్థిస్తూ వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నామని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ శోక సంద్రంలో మునిగిపోయారు, ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతాయుతమైన వృత్తిలో ఉండి ప్రజల రక్తాన్ని తాగుతున్న ఇటువంటి రెవెన్యూ రాక్షసుల మీద చర్యలు చేపట్టాలని రెవెన్యూ ఉన్నతాధికారులను చేతులెత్తి వేడుకుంటున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



నార్పల రెవెన్యూ కార్యాలయం చుట్టూ పదేపదే తిరగాల్సి వస్తుందని తమ సమస్య చెప్పుకుంటున్న రైతులు





రెవెన్యూ కార్యాలయనికి అధికారులు రాక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

# తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని ఎప్పటికీ మరువను..!



రాజకీయంగా గుర్తించిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటా..! ఎమ్మెల్సీగా ఏకగ్రీవమైన సానెపల్లి మంగమ్మ.

సీఎం కు దేశవ్యాప్తంగా గుర్తింపు..ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

**అనంతపురం. ఫిబ్రవరి 24 మనం న్యూస్ ప్రతినిధి :**

రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన తనను చాలామంది అక్కా...మీరు ఎందుకు బయటకు రాలేదని అడిగేవారని, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సహాయంతో తాను ఎమ్మెల్సీ గా ఎకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని సానెపల్లి మంగమ్మ అన్నారు.శుక్రవారం అనంతపు రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అండగా నిలవాలంటూ గతంలో వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి సూచించగా ఆయన నేనుంటానంటూ తనకు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే తనకున్న ఇబ్బందుల వల్ల తాను పూర్తిస్థాయిలో తిరగలేకపోయానన్నారు. అయినప్పటికి తనను విస్మరించకుండా గుర్తించి తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారన్నారు. ఇందుకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్డ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాను పార్టీ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మంగమ్మ తెలిపారు.

**దేశమంతా కీర్తింపబడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈరోజు దేశమంతా ఆయన కీర్తింపబడుతున్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ముఖ్యమంత్రులగా ఉన్న రాష్ట్రాల్లోకూడా లేని విధంగా ఎమ్మెల్సీల్లో దాదాపు 65 శాతం, మంత్రివర్గంలో 80 శాతానికి పైగా, స్థానిక సంస్థల్లో 70 శాతానికి పైగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు పదవులు కల్పిస్తూ చట్టసభల్లో వచ్చే అవకాశం కల్పించారు. బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు, బ్యాక్‌బోన్ క్లాసెస్ అంటూ నిరూపించారు.

18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 స్థానాలను బీసీలకు కేటాయించారు. అనంతపురం జిల్లా స్థానిక సంస్థల అభ్యర్థిగా సానెవారి మంగమ్మకు అవకాశం కల్పించారు.

జిల్లాలో రాక్షక రాజ్యం సాగుతున్న కాలాల్లోనూ అనేకమంది సీనియర్ నాయకులు ఊళ్లు వదలి వెళ్లడం, మరికొందరు జైళ్లలో ఉండిన సందర్భంలోనూ పార్టీ బలహీన పడకుండా కార్యకర్తల్లో ధైర్యం నింపిన వ్యక్తి దివంగత ఎంపీ గంగాధర్. ఆయన సేవలను గుర్తించి 2012-14 వరకు మంగమ్మను పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కోఆర్డినేటర్‌గా నియమించారు. వాల్మీకి కులానికి ప్రాధాన్యత ఇవ్వడమే కాక నేడు ఎమ్మెల్సీగా ఆమెకు అవకాశం కల్పించారు. ఇంతటి అవకాశం కల్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అనంతపురం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఇందుకు సహకరించిన జిల్లా మంత్రి ఉషశ్రీచరణ్, మాజీ మంత్రి శంకరనారాయణ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య పాల్గొన్నారు.

# ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి హుండీ లెక్కింపు 72 రోజులకు రూ.98,13,595/-

**కదిరి ఫిబ్రవరి24 మనం న్యూస్:**



శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీస్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమము శుక్రవారము ఆలయ కార్య నిర్వహణ గురు ప్రసాద్. ఆలయ పాలకమండలి చైర్మన్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిం చారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారికి భక్తులు సమర్పించిన నగదు 72 రోజులకు రూ. 98,13,595/-లు మొత్తము వచ్చినట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణా ధికారిగా శ్రీ.నరసింహరాజు, తనిఖీ అధికారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హిందూపురము డివిజన్, దేవస్థానము సిబ్బంది, యస్.బి.ఐ. బ్యాంకు, కదిరి మేనేజర్ శ్రీ.పి.పణికుమార్, బ్యాంకు సిబ్బంది మరియు భక్తాదులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాన్నిపరిశీలించిన ఎన్నికల పరిశీలకులు డా.పోలా భాస్కర్.

**అనంతపురము,ఫిబ్రవరి, 24 మనం న్యూస్ బ్యూరో**

కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు డా.పోలా భాస్కర్,ఐఏఎస్ శుక్రవారం జిల్లాలోని తాడిపత్రిమండల కేంద్రంలో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల పరిశీలకులు తాడిపత్రి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను కల్యాణదుర్గం ఆర్డిఓ ఏ.నిశాంత్ రెడ్డి,తాడిపత్రి తహసిల్దార్ మునివేలు, మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా,ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులు ఎన్నికల పరిశీలకులకు వివరించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలిపించి చంద్రబాబు కానుక ఇద్దాం




**కదిరి ఫిబ్రవరి24 మనం న్యూస్:**

## మాజీ ఎమ్మెల్యే కందికుంట

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి గుణపాఠం చెప్పి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి చంద్రబాబుకు కానుక ఇద్దాం అంటూ మాజీ ఎమ్మెల్యే కదిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు, శుక్రవారం ఆయన నియోజకవర్గంలోని తలుపుల మండల కేంద్రంలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజవర్గంలో, మండలాలలో గ్రామాలలో, వైకాపా అరాచకాలు అధికమయ్యాయని ప్రజలందరూ వీటిని గమనిస్తున్నారని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు చదువుకున్న మేధావులు ఓటు అనే వజ్రాయుధంతో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు, వైసీపీ ప్రభుత్వ అరాచకాలను దౌర్జన్యాలను ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో అందరు కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలనీ ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు . అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి గెలిపించుకోవాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కన్వీనర్ ముబారక్, టీడీపీ అధికార ప్రతినిధి బండారు మనోహర్ నాయుడు, పర్వీన్ భాను. ఎస్సీ సెల్ రాజశేఖర్ బాబు . నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు, బాబాజాన్, కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సుంకలా పార్వతిదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీపీ పుష్పావతి.

**విడపనకల్లు ఫిబ్రవరి 24 మనం న్యూస్** : విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుంకలా పార్వతీదేవి అమ్మవారి రథోత్సవం సంధర్బంగా విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీపీ కి స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రసాదము అందజేశారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు వైకాపా నాయకుడు కరణం భీమిరెడ్డి, ఎంపిటీసీలు దాసరి వెంకటేష్, శివ, సర్పంచులు ఉమాశంకర్, రాజశేఖర్, వైసిపి నాయకులు వెంకటేష్, షణ్ముఖ గౌడ్, కావలి వెంకటేష్, నాగరాజ్, వన్నూరు స్వామి తదితరులు ఉన్నారు.



# దాదులూరు పోతలయ్య పరుషలో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

**ధర్మవరం. ఫిబ్రవరి 24 మనం న్యూస్**



ధర్మవరం డివిజన్ పరిధిలోని కనగానపల్లి మండలం దాదులూరులో శుక్రవారం జరిగిన పోతలయ్య స్వామి జాతరలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పోతలయ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలనలో 66 ఆమోదం.

మొదటి పేజీ తరువాయి

అనంతపురము స్థానిక సంస్థల నియోజకవర్గానికి సంబంధించి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా ఒకరి నామినేషన్ ఆమోదించి మరొకరి నామినేషన్ తిరస్కరించడం జరిగిందన్నారు. పట్టభద్రుల నియోజక వర్గంలో 63 అభ్యర్థులకు గాను 51 నామినేషన్లు ఆమోదం పొందాయని, 12 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. ఉపాధ్యాయుల నియోజక వర్గంలో 17 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా.14 నామినేషన్లు ఆమోదం పొందాయని మూడు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు.ఈ విదంగా నామినేషన్ల పరిశీలనలో 66 నామినేషన్లు అమోదించ బడ్డాయని,16 నామినేషన్లు తిరస్కరించబడినట్లు అయన చెప్పారు.కార్యక్రమాన్ని కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ఎం. హరి జవహర్ లాల్ ఐఏఎస్ పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రి దేవి, అనంతపురం ఆర్డీవో మధుసూదన్, ఇతర అధికారులు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.